# PRESS CLIPPING
## VIKRAM SOLAR

DATE: 15th April, 2017 PUBLICATION: Andhra Prabha PAGE NO.: 6

vikramsolar®
vision in action

# తిరుపతిలో విక్రమ్ సోలార్ ప్లాంట్

## • టిటిడికి విద్యుత్ సరఫరా

**హైదరాబాద్ :** విక్రమ్ సోలార్ 10 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానమ్స్‌లో ఏర్పాటు చేసింది. విక్రమ్ సోలార్ ఈపీసీ సొల్యూషన్స్ ప్రొవైడర్‌తో పాటు పీవీ మోడ్యూల్ మాన్యూఫ్యాక్చరర్ కూడా.. తాజాగా అభివృద్ధి చేసిన ప్రాజెక్టును టీటీడీతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కూడా కుదుర్చుకుంది. సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్ టీటీడీ కావాల్సిన ఇంధన అవసరాలు విక్రమ్‌సోలార్ తీరుస్తుంది. విక్రమ్ సోలార్ ఎండీ, సీఈవో జ్ఞానేశ్ చౌదరి ఒక ప్రకటనలో ఈపీసీ ప్రాజెక్టులో భాగంగా అత్యంత నాణ్యమైన విద్యుత్‌ను టిటిడికి అందిస్తామని ఈ రంగంలో తమ అనుభవాన్ని పూర్తి సామర్థ్యాన్ని వినియోగిస్తామన్నారు. తిరుమల ప్రాజెక్టు తర్వాత దేశంలో 350 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యానికి చేరుకున్నామని ఆయన అన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్‌ను టిటిడికి చెందిన చిత్తూరు జిల్లాలో ఏర్పాటుచేస్తున్నామని మొత్తం 67 ఎకరాల విస్తీర్ణంలో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్నారు. దీంతో టిటిడికి ఏడాదికి రూ.4.5 కోట్ల విద్యుత్‌బిల్లు కూడా ఆదావుతుందని, ఈ ప్రాంతంలో ఉపాధి కూడా కల్పించబడుతుందన్నారు. స్థానిక పట్టభద్రులకు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలిస్తామని చౌదరి ప్రకటనలో వివరించారు.

EDITION Andhra Pradesh

MEDIA Print

LANGUAGE Telugu